ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 177
మంగళవారం 31 డిసెంబర్ 2024
చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్
HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## గుట్టలో 'న్యూ ఇయర్'కు భారీ ఏర్పాట్లు!!



అందుబాటులో భక్తులకు సరిపడా లడ్డూలు, పులిహోర
ఉ.5 నుండి రా.10 వరకు ప్రసాద కౌంటర్లు ఓపెన్
భారీగా పోలీసు బందోబస్తు
గుట్ట ఆలయ ఈ.ఓ ఎన్. భాస్కర్ రావు వెల్లడి

.. వివరాలు 4లో



## రేపు కోర్టులో చెబుతాం

ఫార్ములా కేసులో అత్యుత్సాహం ఎందుకో
ఈడీ నోటీసులు అందాయి
నేను ఎఫ్ఐఆర్‌ను సవాల్‌చేస్తున్నా..
కోర్టు చెబితే ఏమి ఉండదు కదా
మాజీ మంత్రి కేటీఆర్

03

## దేశం శోకసంద్రంలో ఉంటే రాహుల్ ఎక్కడ



- న్యూ ఇయర్ వేడుకల కోసం వియత్నాం వెళ్లారు
- బిజెపి నేత ఎక్స్ వేదికగా విమర్శలు

03

# మన్మోహన్ సింగ్ తెలంగాణ ఆత్మబంధువు

## మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి.. అసెంబ్లీ తీర్మానం



- ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే రాష్ట్ర కల సాకారం
- ప్రజల గుండెల్లో ఆయన స్థానం శాశ్వతం
- తెలంగాణ గడ్డపై మన్మోహన్‌విగ్రహం
- శాసన సభలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,రోమింగ్‌న్యూస్: దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సిం గ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవల ను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘ టించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగా ణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మా నం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణా ళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు.

మిగతా 2 లో

## నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి

3న ప్రారంభించనున్న సీఎం రేవంత్

03



# మద్దతుగా నిలవండి


## మరిన్ని పెట్టుబడులు పెట్టండి
## మైక్రో సాఫ్ట్‌సీఈవోను కోరిన రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, రోమింగ్‌న్యూస్: టెక్నాలజీ రంగంలో హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా తీర్చిదిద్దేలా రాష్ట్ర ప్రభుత్వం ఏఐ, జెన్‌ఏఐ, క్లౌడ్ ఆధారిత వ్యవస్థల అభివృద్ధిపై దృష్టి సారించిందని, ఈ ప్రయత్నాలకు మైక్రోసాఫ్ట్ సంస్థ కూడా మద్దతుగా నిలవాలని సత్య నాదెళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. ప్రపంచ టెక్ దిగ్గజ మైక్రోసాఫ్ట్ సంస్థ చైర్మన్ అండ్‌సీ ఈవో సత్య నాదెళ్లతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి హైదరాబాద్‌లోని సత్య నాదెళ్ల నివాసంలో సమావేశమయ్యారు.

మిగతా 2 లో

## అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీకార్టర్ కన్నుమూత

- 39వ అధ్యక్షుడిగా సేవలందించిన జిమ్మీ
- ప్రధాని మోడీ సంతాపం



04



02

## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా
కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్

## గోటితోపోయే దానిని గొడ్డలిదాకా తెచ్చారు

సంధ్య థియేటర్ ఘటనపై పవన్ వ్యాఖ్య
సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప నాయకుడు

02



## రైతుబంధు ఇవ్వాలన్న సోయి లేదు

రైతు కూలీలకు సాయం చేస్తానని మాట మార్చిండ్రు
రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు
ప్రతీ ఐదు గంటలకొక మహిళ కిడ్నాప్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

03



## హరీష్‌రావు, కేటీఆర్‌కు సినిమా చూపిస్తాం



- తెలంగాణను ఏటీఎంలా వాడుకొని లూటీ చేశారు
- కొత్త ఏడాదిలో కేటీఆర్‌బుద్ధి మారాలి
- బీఆర్ఎస్ కథ క్లైమాక్స్‌కు చేరంది
- విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాట్‌కామెంట్స్

03


## ఖగోళ పరిశోధనల్లో భారత్ అద్భుత విజయాలు

- 'స్పాడెక్స్'ను ప్రయోగించనున్న భారత్

04



## విద్యార్థులపై లాఠీఛార్జి అమానుషం



- చలికాలంలో జల ఫిరంగులు ప్రయోగిస్తారా
- బీహార్ ఘటనపై మండిపడ్డ ప్రియాంక

04



## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత
- డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం
- అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు

03

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
31 డిసెంబర్
2024





# మన్మోహన్ సింగ్ తెలంగాణ ఆత్మబంధువు

మొదటి పేజీ తరువాయి

1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్ఆర్ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ



రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ꠰÷నాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం‘ అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు‘ అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన ’ఆర్టీఐ’, ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో ’ఆధార్’ తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.



# మద్దతుగా నిలవండి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని తొలి సాంకేతిక సంస్థల్లో మైక్రోసాఫ్ట్ ఒకటని, ప్రస్తుతం 10 వేల మందికి ఉపాధి కల్పిస్తోన్న విషయాన్ని గుర్తుచేసిన ముఖ్యమంత్రి.. రాష్ట్రంలోని 600 మెగావాట్ల (ఎండబ్ల్యూ) సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ లోనూ మైక్రోసాఫ్ట్ పెట్టుబడి పెట్టిన అంశాన్ని ప్రస్తావిస్తూ హైదరాబాద్‌తో పాటు తెలంగాణవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ పెట్టుబడులను విస్తరిస్తున్నందుకు సత్య నాదెళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ, కొత్త మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పనకు అమలు చేస్తున్న ప్రణాళికలు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వంటి సంస్థల ద్వారా పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులను అందుబాటులో ఉంచేందుకు ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండాలనే తమ నిబద్ధతను కొనసాగిస్తామని సత్య నాదెళ్ల తెలిపారు. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్ అవసరాలకు తగినట్లు మౌలిక సదు-పాయాలను మెరుగుపర్చే విషయంలో సీఎం దార్శనికతను సత్య నాదెళ్ల ప్రశంసించారు. ప్రజా ప్రభుత్వం తలపెట్టిన నైపుణాభివృద్ధి, మెరుగైన మౌలిక వసతల కల్పన వంటి అంశాలు ఆర్థికాభివృద్ధికి దోహదపడటంతో పాటు హైదరాబాద్‌ను ప్రపంచంలోని టాప్ నగరాల్లో ఉంచగలవని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పివి

- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పివి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్న తీర్మానానికి ఆమోదం
- పివికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కెటిఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 30 :** మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ’దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీకి వెళ్లి మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించాం. అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించాం. అక్కడికి వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్‌కు జరిగిన గౌరవ ప్రదమైన వీడ్కోలు మన పీవీకి జరుగలేదనే బాధ అనిపించింది. మనవాడైన పీవీ నరసింహా రావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన సభ నుంచి వెళ్తే బాగుంటుంది. ఢిల్లీలో అందరు ప్రధానులకు స్మారకం ఉంది. మన పీవీ నరసింహా రావుకు లేదు. అది మనకు అవమానం, తీరని లోటు. ఈ తీర్మానంతోపాటు దానిని కూడా జతపరిచి పంపించనట్లయితే మన గౌరవం కూడా పెరుగుతుంది. సీఎం ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ తెలుపుతున్నాం. ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతున్నాం’ అని కేటీఆర్ అన్నారు.

# తెలంగాణలో పదిమంది ఐపిఎస్‌ల బదిలీ

**హైదరాబాద్, డిసెంబర్ 30:** తెలంగాణలో 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక బదిలీ అయ్యారు.

# గోటితోపోయే దానిని గొడ్డలిదాకా తెచ్చారు

**గుంటూరు, డిసెంబర్ 30 :** గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన, సినీనటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై పవన్‌కల్యాణ్ స్పందించారు. మంగళగిరిలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప నాయకుడుని, కిందిస్థాయి నుంచి ఎదిగారని కితాబునిచ్చారు. వైకాపా విధానాల తరహాలో అక్కడ వ్యవహరించలేదు. ఆ రాష్ట్రంలో బెనిఫిట్‌షోలకు అవకాశమిచ్చారు. టికెట్ ధర పెంపునకూ వెసులుబాటు కల్పించారు. ఆయన సహకారంతోనే సినిమాల కలెక్షన్లు పెరిగాయి. ’సలార్’, ’పుష్ప2’వంటి సినిమాలకు భారీ వసూళ్లు వచ్చాయి. ’పుష్ప2’ సినిమాకు సీఎం రేవంత్ పూర్తిగా సహకరించారు. టికెట్ రేట్ల పెంపునకు అవకాశం ఇవ్వడం కూడా చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడమే అవుతుందని అన్నారు. అల్లు అర్జున్ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. చట్టం అందరికీ సమానం. ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టను. భద్రత గురించే వారు ఆలోచిస్తారు. థియేటర్ స్టాఫ్ కూడా అల్లు అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. పోనీ, సీట్లో ఆయన కూర్చొన్నాక అయినా, చెప్పి తీసుకెళ్లాల్సిందని అన్నారు. అల్లు అర్జున్ తరఫున ఎవరో ఒకరు బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉంటే బాగుండేది. ఈ ఘటనలో రేవతి చనిపోవడం నన్ను కలచి వేసింది. గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారు. మేమంతా అండగా ఉన్నామని ముందే చెప్పి ఉండాల్సింది. తమ ప్రమేయం లేకుండా తప్పు జరిగి పోయిందని విచారం వ్యక్తం చేయాల్సింది. ఈ విషయంలో ఎక్కడో మానవతా దృక్పథం లోపించింది. అందరూ రేవతి ఇంటికి వెళ్లి భరోసా ఇచ్చి ఉండాల్సింది. పరామర్శించకపోవడం వల్లే ప్రజల్లో ఆగ్రహం వచ్చింది. తన వల్లే ఒకరు చనిపోయారనే వేదన అర్జున్‌లో ఉంది‘ ‘సినిమా అంటే టీమ్.. అందరి భాగస్వామ్యం. అల్లు అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చడం కూడా కరెక్ట్‌కాదు. తొక్కిసలాట ఘటన తర్వాత చోటు చేసుకున్న పరిణామాలపై సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి స్పందించారు. కొన్నిసార్లు పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయి. చిరంజీవి కూడా గతంలో అభిమానులతో కలిసి సినిమాలు చూసేందుకు వెళ్లేవారు. కాకపోతే ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు‘ ‘సినిమా పరిశ్రమలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలోని వారందరూ కూర్చొని మాట్లాడాలి. రాష్ట్రంలో పాపికొండలు వంటి చక్కటి లొకేషన్లు ఉన్నాయి. విజయనగరం అటవీ ప్రాంతంలోనూ అందమైన ప్రదేశాలున్నాయి. ఈ ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు అవసరం. ఇండస్ట్రీలో క్వాలిటీ ఆఫ్ ఫిల్మ్ మేకింగ్ ఉండాలి. స్టోరీ టెల్లింగ్ స్కూల్స్ రావాలి. అప్పుడే మంచి సినిమాలు సాధ్యం‘ అని పవన్‌కల్యాణ్ అన్నారు.

# రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

**కరీంనగర్, డిసెంబర్ 30 :** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చెడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంత్యర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మిషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమిషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.



# హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

## అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

## ఆర్‌డిఐలో కీలక సంస్కరణ చేశారన్న పొన్నం



**హైదరాబాద్, డిసెంబర్ 30:** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవిత చరిత్ర తెలిపేలా స్మారకం ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ మన్మోహన్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఇటీవల మరణించిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా భేటీ అయ్యింది. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తం మెచ్చిన ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఉన్నత స్థానాల్లో ఉన్నప్పటికీ.. ఆయన ఎప్పుడు నిరాడంబరంగా జీవించేవారని.. పార్లమెంట్‌కు కూడా మన్మోహన్ సింగ్ లంచ్ బాక్స్ తెచ్చుకునేవారని చెప్పారు. దేశంలో నోట్లు రద్దు చేస్తే భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని మన్మోహన్ సింగ్ ఎప్పుడు చెప్పేవారని.. కేంద్ర ప్రభుత్వం 2016లో నోట్లు రద్దు చేసిన తర్వాత మన్మోహన్ సింగ్ చెప్పిందే నిజమైందని.. దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. రెండేళ్ల కిందట 92 ఏళ్ల వయసులోనూ మన్మోహన్ సింగ్ ధర్నా చేశారని .. అప్పుడు తనకు ఆయనను కలిసే అవకాశం వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాది చేసుకున్నారు. మన్మో హన్ సింగ్ ఆర్బీఐలో అనేక మార్పులు తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన... కరీంనగర్ ముద్దుబిడ్డ పీవీ ఆధ్వర్యంలో మన్మోహన్ ఆర్థిక మంత్రి అయ్యారని చెప్పారు. మన్మోహన్ తో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందన్నారు పొన్నం. మోడల్ స్కూల్ వ్యవస్థను మన్మోహన్ తీసుకొచ్చరని చెప్పారు. గ్లోబలైజేషన్ తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు పొన్నం. ఆర్టీఐ చట్టంతో పారదర్శకతకు పెద్దపీట దక్కిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన్మోహన్ సింగ్ 90 ఏళ్ల వయసులో వీల్ ఛైర్ లో వచ్చి రాజ్యసభలో ఓటు వేశారని గుర్తు చేశారు పొన్నం. దేశంలో 72 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశారని తెలిపారు. మన్మోహన్ సింగ్ హైదరాబాద్ కు ఓఆర్ఆర్, మెట్రో రైల్ ప్రాజెక్టులు ఇచ్చారని గుర్తు చేశారు పొన్నం. మన్మోహన్ మృతిపై ప్రపంచ దేశాలు స్పందించాయని.. మన్మోహన్ సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు దశ,దిశ చూపిన దార్శనికుడు

## మన్మోహన్‌కు నివాళి కార్యక్రమంలో హరీష్ రావు

## స్కిల్ వర్సిటీకి పివి పేరు పెట్టాలని డిమాండ్



**హైదరాబాద్,డిసెంబర్ 30:** దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయనపై పీవీ నరసింహా రావు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయలేదని చెప్పారు. లైసెన్స్ రాజ్, పర్మిషన్ రాజ్, కోటా రాజ్ విధానాలకు మన్మోహన్ స్వస్తి పలికారని తెలిపారు. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సభ నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగినట్లు వార్తలొచ్చాయి. కానీ ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్‌పై ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని గుర్తుచేశారు. మన్మోహన్ సింగ్ జీవితం దేశ సేవలో ధన్యమైందని చెప్పారు. ఆయన సేవలను గుర్తుంచుకునేలా ప్రభుత్వాలు ఏం చేసినా బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని వెల్లడించారు. పీవీ ఖ్యాతిని చాటేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని, స్కిల్ వర్సిటీకి నరసింహారావు పేరు పెట్టాలని ప్రతిపాదించారు. భారత రత్నకు మన్మోహన్ సింగ్ 100 శాతం అర్హులేనని చెప్పారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ కోరుతున్నదని తెలిపారు. గతంలో పీవీకి భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ తీర్మానించిందని, దానికి అనుగుణంగా కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం ఇచ్చిందని గుర్తుచేశారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను బాగుచేసేందుకు పీవీ-మన్మోహన్ ద్వయం కృషి చేసిందని వెల్లడించారు. 1996లో కాంగ్రెస్ ఓటమికి ఆర్థిక సంస్కరణలూ కారణమని ఓ కమిటీ నివేదిక ఇచ్చిందని, దానిని చూసిన మన్మోహన్ సింగ్ కంటతడి పెట్టారని పేర్కొన్నారు. మన్మోహన్ భౌతికంగా లేకున్నా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ ఉంటాయన్నారు. విదేశాల్లోనూ ఆయనకు ఉన్నత ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. వాటికంటే దేశమే ముఖ్యమని చాటిన గొప్ప వ్యక్తి మన్మోహన్ అని చెప్పారు. ఆయన ఎప్పుడూ పదవుల కోసం చూడలేదని, పదవులే ఆయనను వెతుక్కుంటూ వచ్చాయన్నారు. మన్మోహన్ సంతాప తీర్మానాన్ని మండలిలోనూ పెట్టి ఉంటే బాగుండేదని చెప్పారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
31 డిసెంబర్
2024





# ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా
# సాదుల మధుసూదన్

**ప్రధాన కార్యదర్శిగా ఎన్. రమేష్ రావు**
**కోశాధికారిగా పి రాఘవేందర్ రెడ్డిలు**
**భారీ మెజార్టీతో ఎన్నిక**

హైదరాబాద్: ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షునిగా అంబర్ పేట ప్రగతివిద్యానికేతన్ హైస్కూల్ చైర్మన్ సాధుల మధుసూదన్ భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. సాదుల మధుసూదన్ కు 2220 ఓట్లు పోల్ కాగా ఆయన సమీప అభ్యర్థి ప్రకాష్ బాబుకు 91 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. 2129ఓట్ల భారీ మెజార్టీతో ఆయన ఎన్నికైనట్లు తెలంగాణ ట్రస్మా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు ఎన్నికల కమిషన్ చైర్మన్ నర్రా నారాయణరెడ్డి తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్రా నారాయణరెడ్డి సోమవారం మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరాలు ప్రకటించారు.

ప్రధాన కార్యదర్శిగా ఎన్. రమేష్ రావు కు 2217 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి కే. వీరన్నకు 94 ఓట్లు పోలయ్యాయి. 2123 ఓట్ల భారీ మెజారిటీతో ఆయన విజయం సాధించారు. అదేవిధంగా కోశాధికారిగా పీ. రాఘవేంద్ర రెడ్డి 2193 ఓట్లు నమోదు కాగా

సమీప ప్రత్యర్థి ఆర్. విష్ణువర్ధన్ రావుకు 118 ఓట్లు పోలయ్యాయి. పి. రాఘవేంద్ర రెడ్డి 2075 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాష్ట్రంలోని 11,000 పాఠశాలల్లో 35, 00, 000 మంది విద్యార్థులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా సాదుల మధుసూదన్ ఎన్నిక కావడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నది. పోలైన ఓట్లలో 92 శాతం ఓట్లు సాధించి సరికొత్త చరిత్రకు సాదుల మధుసూదన్ శ్రీకారం పలికినట్లు అయిందని ప్రైవేట్ పాఠశాల వ్యవహర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.







## డిజిటల్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు

దేశంలోనే మొట్టమొదటిసారిగా డిజిటల్ బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వహించినట్లు ఎన్నికల అధికారి నారాయణరెడ్డి తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి అత్యద్భుతంగా ప్రతి ఓటరు ఉత్సాహంగా ప్రతి జిల్లాలో ఆన్లైన్ లో ఓటింగ్ కు అవకాశం లభించిందని ఆయన వెల్లడించారు. అందరి సభ్యుల అభిప్రాయ సేకరణ తీసుకొని ఈ ఆన్లైన్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని కరెస్పాండెంట్ల నుంచి వచ్చిన ప్రతిపాదన మేరకు ఎంతో సాహసోపేతమైన... చరిత్రలో ఇప్పటివరకు ఎవరు చేయని విధంగా డిజిటల్ బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడం విశేషం.ఆన్లైన్ పద్ధతిలో ఎన్నికలు తొలిసారి నిర్వహించినప్పటికీ 53.1 ఓటింగ్ జరిగిందని ఆయన వివరించారు. ఎన్నికల కమిషన్ నిర్ణయం మేరకు ఓటింగ్ చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సంగారెడ్డి, ములుగు, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, జిల్లాలో 95 నుంచి 98% ఓటింగ్ జరిగిందని చెప్పారు. అదేవిధంగా జోగులాంబ, సిరిసిల్ల, నారాయణపేట, మంచిర్యాల జిల్లాలో 20 శాతం పైగా ఓటింగ్ జరిగింద ని చెప్పారు. ట్రస్మాలో మొత్తం 4353 ఓట్లు ఉండగా 2311 ఓట్లు పోలయ్యాయన్నారు.

## ఎన్నిక ధ్రువీకరణ పత్రాల అందజేత


ఎన్నికల్లో విజయం సాధించిన అధ్యక్షునిగా భారీ మెజార్టీతో ఎన్నికైన సాదుల మధుసూదన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎం రమేష్ రావు కోశాధికారిగా ఎన్నికైన పి రాఘవేంద్ర రెడ్డిలకు వారు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు ట్రస్మా ఎన్నికల కమిషనర్ నర్రా నారాయణరెడ్డి తోపాటు ఎన్నికల కమిటీ సభ్యులు ఎస్. శ్రీనివాస్ రెడ్డి, రామ కవచం నాగరాజు, కే ఇన్నారెడ్డి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బండి లక్ష్మణ్, ఈ ప్రభాకర్ రెడ్డి, బత్తుల లక్ష్మణ్, ఆదినాధ్, పి. సుందర్, ఎస్. కొమురయ్యలు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.




## బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ సంక్షేమమే పరమావధిగా ముందుకు: రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్



బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ సంక్షేమమే పరమావధిగా తాను కార్యాచరణ ప్రణాళిక తీసుకొని ముందుకు సాగుతామని ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సోమవారం అయిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో తనకు భారీ ఓట్లు వేసి గెలిపించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఏ నమ్మకంతోనైతే ఓట్లేసారో అంతకంటే ఎక్కువ సంక్షేమం బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ కు జరిగే విధంగా తాను పనిచేస్తానని చెప్పారు. మారుమూల గ్రామం నుంచి హైదరాబాదు నడిబొడ్డున గల ప్రతి పాఠశాల కరస్పాండెంట్ తనపై ఓటేశారని చెప్పారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ గౌడ్, కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, గొట్టిపర్తి భాస్కర్, గుల్నని, బోల్ల శ్రీకాంత్, ఈ. అచ్చయ్యా గౌడ్, ఉమామహేశ్వరరావు, మంచాల రఘు సహిద్, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి లు నూతనంగా ఎన్నికైన నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ట్రస్మా కు మంచి రోజులు: ఎన్నికల కమిషనర్ నర్రా నారాయణరెడ్డి



ప్రతీ జిల్లా నుంచి రెస్పాండెంట్లు ఉత్సాహంగా పోలింగ్ లో పాల్గొనడంతో పారదర్శకంగా జరిగిన ఎన్నికలు విజయవంతంగా ముగిశాయని తెలంగాణ ట్రస్మా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు ఎన్నికల కమిషన్ చైర్మన్ నర్రా నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దేశంలోని మొట్టమొదటిసారిగా డిజిటల్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి సరికొత్త చరిత్రకు శ్రీకారం పలికామని చెప్పారు. ఎన్నిక విధానం వినూత్నంగా నిలిచిందన్నారు. నూతన ఒరవడికి శ్రీకారం పలికిందని చెప్పారు. దీనివల్ల సమయం ఆదా కావడమే కాకుండా పారదర్శకంగా ప్రతి ఒక్కరు తమ ఇంటి నుంచే ఓటు వేసే అరుదైన అవకాశం కల్పించినట్లు చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు వారి సమస్యల పరిష్కారం కోసం మంచి నాయకత్వం కోసం ఇన్నాళ్లు ఎదురు చూశారని చెప్పారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల విధానంలో గెలుపొందిన నాయకులు ఆ దిశగా తమ కార్యాచరణ సిద్ధం చేసుకుని ముందుకు సాగుతారని ఆయన తన ఆశాభావం వ్యక్తం చేశారు.



# మధన్న గెలుపు అభివృద్ధికి మలుపు

## సాదుల మధుసూదన్ ను ఘనంగా సన్మానించిన కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, గొట్టిపర్తి భాస్కర్

అంబర్ పేట, రోమింగ్ న్యూస్: ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా భారీ విజయం సాధించిన ప్రముఖ విద్యావేత్త సాదుల మధుసూదన్ ను యాదగిరిగుట్ట ఎస్.వీ.ఎన్ డిజిటల్ హైస్కూల్ వ్యవస్థాపకులు గొట్టిపర్తి భాస్కర్, దిల్ సుక్ నగర్

లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి లు ఘనంగా సన్మానించారు. సోమవారం అంబర్ పేటలోని ప్రగతి విద్యానికేతన్ లో సాధుల మధుసూదన్ ను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధుసూదన్ నాయకత్వంలో బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు అభివృద్ధి బాటలో పయనిస్తాయనే నమ్మకం ఉన్నదని చెప్పారు. మదన్న అంటేనే నమ్మకం... మదన్న అంటేనే భరోసా... అందువలనే పోలైన ఓట్లలో 92 శాతం ఓట్లు సాధించి విజయదుంది మోగించారని వారు ఈ సందర్భంగా ప్రశంసించారు. ఇది సరికొత్త చరిత్రకు నాంది పలికిందని చెప్పారు. ఇప్పటివరకు ఎక్కడా లేనివిధంగా డిజిటల్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి ప్రతి కరస్పాండెంట్ ఓటు వేసే వాతావరణం కల్పించిన ఘనత వారికి దక్కిందని చెప్పారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
31 డిసెంబర్
2024






# గుట్టలో 'న్యూ ఇయర్'కు భారీ ఏర్పాట్లు!!

**అందుబాటులో భక్తులకు సరిపడా లడ్డూలు, పులిహోర**
**ఉ.5 నుండి రా.10 వరకు ప్రసాద కౌంటర్లు ఓపెన్**
**భారీగా పోలీసు బందోబస్తు**
**గుట్ట ఆలయ ఈ.ఓ ఎన్. భాస్కర్ రావు వెల్లడి**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: బుధవారం న్యూ ఇయర్ ప్రారంభం సందర్భంగా యాదగిరిగుట్ట నారసింహుడి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో.. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు. సోమవారం సాయంత్రం కొండపై ఈవో కార్యాలయంలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈవో తెలిపిన వివరాల ప్రకారం.. భక్తుల సౌకర్యార్థం యాదగిరిగుట్ట టెంపుల్ తో పాటు అనుబంధ ఆలయమైన పాతగుట్ట నారసింహుడి క్షేత్రంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అరేంజ్మెంట్స్ చేస్తున్నామని పేర్కొన్నారు. న్యూ ఇయర్ రోజున ఉదయం నుండి రాత్రి ఆలయాన్ని మూసివేసే వరకు.. నిరంతరాయంగా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నారు. అలాగే ఎంత మంది భక్తులు వచ్చినా.. రద్దీకి సరిపడా లడ్డూలు, పులిహోర ప్రసాదాన్ని అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. న్యూ ఇయర్ కోసం 100 గ్రాముల లడ్డూలు, అభిషేకం లడ్డూలతో పాటు పులిహోర ప్రసాదాన్ని ఎక్కువ మొత్తం తయారు చేపిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా.. న్యూ ఇయర్ రోజున(బుధవారం) ఉదయం 5 నుండి రాత్రి 10 గంటల వరకు ప్రసాద కౌంటర్లు తెరిచి ఉంటాయని తెలిపింది. ఇక రద్దీకి అనుగుణంగా తాగునీరు, కొండపైకి భక్తులు రాకపోకలు జరపడానికి ఎప్పటిలాగే ఉచిత ఆర్టీసీ బస్సులను నడిపిస్తామని, అవసరమైతే బస్సుల సంఖ్యను పెంచుతామన్నారు. రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులతో ప్రత్యేక బందోబస్తు, భద్రత కల్పించనున్నట్లు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి రోజు నాన్ స్టాప్ దర్శనాలు

వైకుంఠం ఏకాదశి రోజున నాన్ స్టాప్ ఉత్తర ద్వారదర్శనం జనవరి 10న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని.. భక్తుల సౌకర్యార్థం ఉదయం 5:15 గంటల నుండి రోజు మొత్తం నారసింహుడి ఉత్తర ద్వారదర్శనం కల్పించనున్నామని ఈవో భాస్కర్ రావు వెల్లడించారు. తెల్లవారుజామున ఉదయం 5:15 గంటలకు లక్ష్మీసమేత నారసింహుడు ఉత్తర ద్వారం గుండా బయటకు వచ్చి భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజున వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేశామని, రూ.150 టికెట్ పై రోజు మొత్తం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తూనే ధర్మదర్శనాలు యథావిధిగా కొనసాగుతాయని చెప్పారు. వైకుంఠ ఏకాదశి రోజున వీఐపీల తాకిడి ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో.. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటూ

భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, సూపరింటెండెంట్ రాజన్ బాబు తదితరులు ఉన్నారు.

# సింగిల్ యూజ్ కారీ బ్యాగులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం

**తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబెర్ సెక్రటరీ రవి గుగులోతు.**



హైదరాబాద్, డిసెంబర్ 30(రోమింగ్ న్యూస్): నిబంధనలకు విరుద్ధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు సమాజంలో పెద్ద ఎత్తున వస్తూ వ్యవస్థను తీవ్రమైన ఇబ్బందులకు, నష్టానికి గురి చేస్తున్నాయని, వాటిని నియంత్రించే చర్యలు చేపట్టాలని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య సోమవారం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్య కార్యదర్శి రవి గుగులోతు ను కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో స్థానికంగా నిర్వహించే వారాంతపు సంతల్లో ఈ ప్లాస్టిక్ వినిమయం భయపెడుతోందని, అంతేగాక అనేకమంది చిరువ్యాపారులు పెద్దస్థాయిలో వీటి వాడకాన్ని కొనసాగిస్తున్నారని వివరించారు. అంతేగాక సరైన నిర్వహణ లేక గ్రామాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కొండల్లా పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని, పలు చోట్ల దహనం జరుగుతున్న వైనం మా సంస్థ గుర్తించిందని కార్యదర్శి దృష్టికి తీసుకుపోయారు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే అనేక సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన పొల్యూషన్ బోర్డు కార్యదర్శి ... సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై త్వరలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా. ..కౌన్సిల్ ముద్రణ చేస్తున్న " ఎన్విరాన్మెంట్ యాక్టివిస్ట్ " మాసపత్రిక సంచికను అందజేశారు.

# జనగామ అడిషనల్ ఎస్పీ గా చేతన్

**నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ**



జనగామ, డిసెంబర్ 30 :(రోమింగ్ న్యూస్) జనగామ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏ ఎస్ పి) గా చేతన్ నితిన్ ఐపీఎస్ ఆఫీసర్ను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పదిమంది ఐపీఎస్ ఆఫీసర్లను నియమిస్తూ సోమవారం విడుదల చేసిన జీవో నెంబర్ 1738 ప్రకారం జనగామ ఎస్పీగా చేతన్ నితిన్ ను నియమిస్తున్నట్లు ప్రకటించారు.

# బిఎస్ఎన్ఎల్ బంపర్ ఆఫర్, కొత్త సంవత్సరం సరికొత్త ప్లాన్

BSNL
Connecting India Faster

**హైదరాబాద్:** మొబైల్ వినియోగదారులకు కొత్త సంవత్సరం వేళ కంపెనీలు సరికొత్త ఆఫర్లు అందిస్తున్నాయి. అయితే, రీఛార్జ్ ధరలు ఎక్కువగా ఉండ దంతో చాలా మంది ఇతర టెలికాం నెట్వర్క్ మారాలనుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా అదే జరుగు తోంది. ఇలాంటి పరిస్థి తులను తమకు అనుకూలంగా మార్చు కునేందుకు ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమి టెడ్ సరికొత్త రీఛార్జ్ ప్లాన్లు తీసుకొ స్తోంది. ఈ నూతన సంవత్సరం సందర్భంగా తమ నెట్వర్క్ యూ జర్లకు ఓ బంపర్ ఆఫర్ తీసుకొ చ్చింది. నెలకే రూ.300 పైన వసూలు చేస్తున్న ఈ రోజుల్లో కేవలం రూ.277కే 60 రోజుల వ్యాలిటీడీ ప్యాక్ తీసుకొచ్చింది.

రూ.277తో రీఛార్జ్ చేసుకుంటే అన్లిమిటెడ్ వాయిస్ కాల్స్ రావడంతో పాటు 120 జీబీ హై స్పీడ్ డేటా లభిస్తుంది. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకున్న వారు రోజుకు గరిష్ఠంగా 2జీబీ డేటా వినియోగించుకోవచ్చు. అంటే 60 రోజులకు 120 జీబీ వస్తుంది. అయితే, ఈ ఆఫర్ జనవరి 16, 2025 వరకే అందుబాటులో ఉంటుంది. ఆలోపు రీఛార్జ్ చేసుకున్న వారికి మాత్రమే ఈ ప్లాన్ వర్తిస్తుంది. ఆ తర్వాత అందుబాటులో ఉ ండకపోవచ్చు. న్యూ ఇయర్ సందర్భంగా ఈ ప్రత్యేక ప్లాన్ తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్ వేదికగా ఓ ట్వీట్ చేసింది బీఎస్ఎన్ఎల్.

ఎక్కువ డేటాతో ఈ పండగల సీజన్ మరింత సంతోషకరంగా మారనుంది. రూ. 277తో రీఛార్జ్ చేసుకుని 120జీబీ పొందండి. 60 రోజుల వ్యాలిడిటీ ఉంటుంది. ఈ ఆఫర్ జనవరి 16, 2025 వరకు అందుబాటులో ఉంటుంది' అని బీఎస్ఎన్ఎల్ పేర్కొంది. రోజు వారీ డేటా పరిమితి ముగిసిన తర్వాత 40కేబీపీఎస్కి డేటా స్పీడ్ తగ్గించబడుతుందని తెలిపింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్టెల్, వొడాఫోన్ ఐడియాలు కొద్ది రోజుల క్రితమే రీఛార్జ్ ప్లాన్ల ధరలను భారీగా పెంచేశాయి. దీంతో చాలా మంది బీఎస్ఎన్ఎల్కి మారుతున్నారు. ప్రతి నెలా ప్రభుత్వ నెట్వర్క్కి మారుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. అయితే, ఇప్పటికీ 5జీ కేటగిరీలో జియోనే కస్టమర్లను ఆకర్షించడంలో టాప్లో కొనసాగుతోంది. బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సరిగా రావట్లేదని, డేటా స్పీడ్ చాలా స్లోగా ఉందనే ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో కస్టమర్లను ఆకర్షించేందుకు కొత్త కొత్త ప్లాన్లు తీసుకొస్తోంది.

# జనగాంలో ఉపాధ్యాయ ఓటర్లు 921


## పురుషులు: 556 స్త్రీలు: 365



జనగామ,డిసెంబర్ 30: (రోమింగ్ న్యూస్) : వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం తుది ఓటరు జాబితాను ఈరోజు అనగా సోమవారం ప్రచురించినట్లు జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ జాబితా రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మండల విద్యాధికారి కార్యాలయాలు, జిల్లా విద్యాధికారి కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్, అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వద్ద పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

## తుది ఓటరు జాబితా వివరాలు......

జనగామ జిల్లాలోని 12 మండలాల వారీగా 12 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 921 ఓటర్లున్నారు. ఇందులో భాగంగా పురుష ఓటర్లు 556, స్త్రీలు 365 మంది ఉన్నారు. జనగామ నియోజకవర్గ పరిధిలో పురుష ఓటర్లు 284, మహిళా ఓటర్లు 193గా మొత్తం 477 మంది ఓటర్లున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో పురుష ఓటర్లు 38, మహిళా ఓటర్లు 34తో మొత్తం 72 మంది ఓటర్లున్నారు. దేవరుప్పల మండలంలో పురుష ఓటర్లు 30, మహిళా ఓటర్లు 15గా మొత్తం 45 మంది ఓటర్లున్నారు. కొడకండ్ల మండల పరిధిలో పురుష ఓటర్లు 19, మహిళా ఓటర్లు 12తో మొత్తం 31 మంది ఓటర్లున్నారు. తరిగొప్పుల మండలంలో పురుష ఓటర్లు 8, మహిళలు 8గా మొత్తం 16 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే జాఫర్గడ్ మండల పరిధిలో పురుష ఓటర్లు 10, మహిళా ఓటర్లు 14తో మొత్తం 24 మంది ఓటరు ఉన్నారు. బచ్చన్నపేట మండలంలో పురుష ఓటర్లు 38, మహిళలు 28గా మొత్తం 66 మంది ఓటర్లున్నారు. ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ పరిధిలో పురుష ఓటర్లు 44, మహిళా ఓటర్లు 21తో మొత్తం 65 మంది ఓటర్లు ఉన్నారు. నర్మేట మండలంలో పురుష ఓటర్లు 20, మహిళలు 7గా మొత్తం 27 మంది ఓటర్లు ఉన్నారు. అదే విధంగా రఘునాథపల్లి మండల పరిధిలో పురుష ఓటర్లు 25, మహిళా ఓటర్లు 15తో మొత్తం 40 మంది ఓటర్లున్నారు. లింగాల ఘనపురం మండలంలో పురుష ఓటర్లు 29, మహిళలు 14గా మొత్తం 43 మంది ఓటర్లు ఉన్నారు. చిల్పూర్ మండల పరిధిలో పురుష ఓటర్లు 11, మహిళా ఓటర్లు 4తో మొత్తం 15 మంది ఓటర్లున్నారు.




# రైతులతో చర్చలకు కేంద్రం సిద్ధం

## జనవరి 3న చర్చలకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 30:** రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కెఎం)ని ఆహ్వానించింది. రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీంకోర్టు కమిటీ రైతులతో చర్చలు జరపనుంది. ఎస్కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు రమిందర్ సింగ్ పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది. బంద్తో వందేభారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు.

# కుంభమేళాకు ప్రత్యేక రైలు ప్యాకేజీలు

**హైదరాబాద్,డిసెంబర్ 30 :** తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లాలనుకునే వారకి దక్షిణమధ్యరైల్వే గుడ్ న్యూస్ తెలిపింది. ఇప్పటికే ప్రయాగ్ రాజ్ లో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. గంగా.. యమునా.. సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో స్నానం చేస్తే జన్మ .. జన్మల పాపాల నుంచి విముక్తి లభిస్తుందని హిందువులు నమ్ముతుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లే భక్తులకు ఐఆర్టిసి ప్రత్యేక ప్యాకేజీని ప్రవేశపెట్టింది.కుంభమేళా టూర్ ప్యాకేజీలో 8 రోజుల ( 7 రాత్రులు) పర్యటనలో మూడు పుణ్య క్షేత్రాలను సందర్శించుకోవచ్చు. సికింద్రాబాద్ నుంచి బయలు దేరే ఈరైలు తెలుగు రాష్ట్రాల మీదుగా కాశీ.. అయోధ్య.. ప్రయాగ్ రాజ్ వెళ్తుంది. జనవరి 19 తేదీన సికింద్రాబాద్ లో ఈ ట్రైన్ ప్రారంభమవుతుంది. ఈ ట్రైన్ లో మొత్తం 576 సీట్లు ఉండగా వాటిలో స్లీపర్ 320.. థర్డ్ ఏసీ 206.. సెకండ్ ఏసీ 50 ఉన్నాయి. సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్లలో బోర్డింగ్.. డీబోర్డింగ్ కు అవకాశం ఉంటుంది.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
31 డిసెంబర్
2024





# రేపు కోర్టులో చెబుతాం

- ఫార్ములా కేసులో అత్యుత్సాహం ఎందుకో
- ఈడీ నోటీసులు అందాయి
- నేను ఎఫ్ఐఆర్‌ను సవాల్‌చేస్తున్నా..
- మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 30 :** ఈడీ ద్వారా నోటీస్ వచ్చింది..దానిలో ఏమి అనుమానం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేపు కోర్టులో చెబుతాం.. ఏ కేసులో దూకుడుగా లేని ఈడీ? ఈ కేసులో మాత్రం అత్యుత్సాహం చూపిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. నేను ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తున్నాను.. కోర్టు ఏమి చెబుతోంది.. కోర్టు చెబితే ఈడీ, ఏసీబీ ఇక ఏది కూడా ఉండదు కదా అన్నారు. మన్మోహన్ సింగ్ కోసం ప్రత్యేక సమావేశం పెట్టారు..పీవీ ని కూడా గౌరవించాలన్నారు. పీవీ కి కూడా న్యాయం జరిగే దాకా కొట్లాడతామన్నారు. 2025 సంవత్సరంలో కమిటీ లు ఉంటాయి, సంస్థాగత నిర్మాణం ఉంటుందన్నారు. సభ్యత నమోదు ఉంటుందన్నారు. అధ్యక్షుడు ఎన్నిక కూడా ఉంటుందని కేటీఆర్ అన్నారు. బహిరంగ సభ పై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రక్షణ కవచం లాగా ఇక్కడ బీజేపీ ఎంపీ లు, కేంద్ర మంత్రులు ఉన్నారని తెలిపారు. అందుకే అమృత్ టెండర్ లపై కేంద్రం నోరు విప్పట్లేదన్నారు. పనికి మాలిన కేస్ లు పెడుతున్నారని మండిపడ్డారు కేటీఆర్. అక్రమ కేస్ లు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని అన్నారు. నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.. మంత్రి గా నిర్ణయం తీసుకున్నాను అని మొదటి రోజు చెప్పానని ..ఇప్పుడు కూడా అదే మాటకు చెప్తున్నానని తెలిపారు. ప్రొసీజర్ లో తప్పులు ఉంటే ఎన్నికల కమిషన్ ని అడగండి అన్నారు. రేపు కోర్ట్ ముందుకు వస్తుంది.. అందుకే నేను ఎక్కువగా మాట్లాడను అన్నారు. దీనిలో అవినీతి జరగలేదు అని వాళ్లకు కూడా తెలుసని కేటీఆర్ అన్నారు. మొన్న సీఎం చిట్ చాట్ లో కూడా అవినీతి ఎక్కడ జరిగింది అంటే.. చెప్పలేక పోయారని కేటీఆర్ గుర్తుచేశారు.

### గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యం.??

కాంగ్రెస్ ప్రభుత్వానికి గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యమో అర్థం కావడం లేదని, బీఆర్ఎస్ పాలనలో గురుకులు ఒక వెలుగు వెలిగితే ఇప్పుడు అంధకారంలో మగ్గుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్లలో ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తు ఎదిగిన గురుకులాల గౌరవం.. ఏడాదిలో ఎందుకు పడిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. గురుకులాలను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టే ప్రయత్నం చేస్తున్నారా అని మండిపడ్డారు. ఇది కక్ష, శిక్ష్యా లేక నిర్లక్ష్యమా అని ఎక్స్ వేదికగా కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీశారు. మండలానికి ఒక్క గురుకుల పాఠశాలకు మాత్రమే పరిమితం చేసే కుట్ర దాగి ఉందా అని సందేహం వ్యక్తం చేశారు.

# హరీష్‌రావు, కేటీఆర్‌కు సినిమా చూపిస్తాం

- తెలంగాణను ఏటీఎంలా వాడుకొని లూటీ చేశారు
- కొత్త ఏడాదిలో కేటీఆర్‌బుద్ధి మారాలి
- బీఆర్ఎస్ కథ క్లైమాక్స్‌కు చేరంది
- విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాట్‌కామెంట్స్



**హైదరాబాద్, డిసెంబర్ 30:** బీఆర్ఎస్‌పై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్.. తెలంగాణ ప్రజలు ఏం అనుకుంటారో అనే సోయి లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను ఏటీఎం లాగ వాడుకుని లూటీ చేసి.. ఇప్పుడు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరంలోనైనా.. కేటీఆర్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుణ్ణి కోరుతున్నట్లు తెలిపారు. మరోవైపు.. ఈరోజు ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ సభకు వస్తారు అనుకున్నా.. మన్మోహన్ సింగ్ మంత్రి వర్గంలో కేసీఆర్ మంత్రిగా పని చేశారు.. కనీసం అందుకైన సభకు వచ్చి సంతాపం చెప్తారు అనుకున్నా.. కానీ రాలేదన్నారు. వచ్చే ఏడాదిలో హరీష్ రావు, కేటీఆ ర్‌కు సినిమా చూపిస్తామని బీర్ల ఐలయ్య హెచ్చరించారు. సంక్రాంతికి రైతులకు రైతు భరోసా ఇస్తామని.. నిజమైన రైతులకు రైతు భరోసా ఇస్తామని తెలిపారు. మరోవైపు.. బీఆర్ఎస్ బీసీలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. 2018లో ఉన్న రిజర్వేషన్ తగ్గించింది బీఆర్ఎస్ అని తెలిపారు. కేటీఆర్ జైలుకు పోవడం ఖాయం.. ఇప్పటికే కవిత బెయిల్ మీద ఉంది.. కేసీఆర్ ఫాంహౌస్‌లో ఉన్నాడు.. హరీష్ కొత్త దారులు వెతుక్కుంటున్నారని బీర్ల ఐలయ్య తెలిపారు. 2025లో పార్టీ అధ్యక్షుడి ఎన్నిక అంటున్నాడు కేటీఆర్.. బావ బామ్మర్దిలు కలిసి కేసీఆర్ ను సభకు రానివ్వడం లేదు.. పార్టీ అధ్యక్షుడి సంగతి ఏంటో..? అని బీర్ల ఐలయ్య ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కటి అయ్యారు కాబట్టి.. బీఆర్ఎస్ కి ఒక్క సీటు రాలేదని అన్నారు. లిక్కర్ కేసులో బెయిల్ మీద ఉన్న కవిత.. బీసీల గురించి మాట్లాడుతున్నారు.. మీరు బీసీలను మోసం చేస్తేనే కదా.. మిమ్మల్ని ఓడగొట్టిందని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు.

### దేశం శోకసంద్రంలో ఉంటే
# రాహుల్ ఎక్కడ

**న్యూ ఇయర్ వేడుకల కోసం వియత్నాం వెళ్లారు**

**బిజెపి నేత ఎక్స్ వేదికగా విమర్శలు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30 :** మన్మోహన్ సింగ్ మరణానంతరం పలు అంశాల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య వివాదం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై బీజేపీ విరుచుకుపడింది. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఒకవైపు దేశం మొత్తం సంతాపం వ్యక్తం చేస్తోందని బీజేపీ పేర్కొంది. మరోవైపు రాహుల్ గాంధీ నూతన సంవత్సర వేడుకల కోసం వియత్నాం వెళ్లారని ఆరోపించింది. మన్మోహన్ సింగ్ చితాభస్మ నిమజ్జనానికి కాంగ్రెస్, గాంధీ కుటుంబానికి చెందిన వారు ఎవరూ హాజరు కాలేదని బీజేపీ విమర్శించింది. బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా రాహుల్ గాంధీని విమర్శిస్తూ.. ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో యావత్ దేశం శోకసంద్రంలో మునిగిపోయింది. మరోవైపు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వియత్నాం వెళ్లారు. మాజీ ప్రధాని మరణంపై రాహుల్ గాంధీ రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ ప్రయోజనాల కోసం ఆయన మరణాన్ని కూడా ఉపయోగించుకున్నారు. గాంధీ కుటుంబం, కాంగ్రెస్ సిక్కులను ద్వేషిస్తున్నాయి. ఇందిరా గాంధీ దర్బార్ సాహిబ్‌ను అవమానించిన తీరును మర్చిపోవద్దు' అని రాసుకొచ్చారు. మరోవైపు బీజేపీ ఆరోపణలపై కాంగ్రెస్ కూడా స్పందించింది. రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా విదేశీ పర్యటనకు వెళ్లారని, దీని వల్ల ఎవరికీ ఇబ్బంది లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇది వారి వ్యక్తిగత అంశమని పార్టీ పేర్కొంది. ఈ పార్టీ విభజన రాజకీయాలను ఎప్పుడు విడనాడనుందని కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ పేర్కొన్నారు. అయితే.. కుటుంబ గోప్యతను గౌరవిస్తూ.. మన్మోహన్ సింగ్ అస్తికలు నిమజ్జనం చేసేందుకు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుటుంబంతో పాటు వెళ్లలేదని పార్టీ మీడియా విభాగం అధిపతి పవన్ ఖేరా ఒక ప్రకటనలో తెలిపారు.

# నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి

### 3న ప్రారంభించనున్న సీఎం రేవంత్

**హైదరాబాద్,డిసెంబర్30 :** ప్రతిష్టాత్మక అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. దేశంలోనే అతిపెద్దదైన ఈ ఎగ్జిబిషన్ ప్రతి సంవత్సరం జనవరి 1న నాంపల్లి గ్రౌండ్‌లో వేడుకగా నిర్వహిస్తారు. కానీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వారం రోజులు సంతాపదినాలుగా ప్రకటించడంతో ఈసారి జనవరి 3కి వాయిదా పడింది. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్న నుమాయిష్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్‌లు హాజరుకానున్నట్లు సమాచారం. నుమాయిష్‌కు.. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఖ్యాతి లభించింది. ప్రతి సంవత్సరం కనీసం 25 లక్షల మంది సందర్శకులు ఈ ప్రదర్శనకు తరలివస్తుంటారు. షెడ్యూల్ ప్రకారం ఏటా 46 రోజుల పాటు సాగే ఈ ప్రద ర్శన ఈసారి 44 రోజులే జరగనుంది. ఇప్పటికే నాంపల్లి గ్రౌండ్స్‌లో ఎగ్జిబిషన్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేశారు నిర్వాహకులు. నుమాయిష్ ద్వారా ఈసారి 10వేల మంది లబ్ది పొందబోతున్నారు. నాంపల్లి గ్రౌండ్స్‌లోని 26 ఎకరాల్లో ఏర్పాటు అయ్యే నుమాయిష్‌లో.. ఈసారి దాదాపు 2300 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. ఇందులో కళాత్మక వస్తువులు, వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్స్, పిల్లలకు టాయ్స్, ప్లే థీమ్స్, ఫుడ్ కోర్టులు, అమ్యూజ్‌మెంట్ పార్కులు ఇంకా రకరకాల వస్తువులు ప్రదర్శిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపారులు ఈ ఎగ్జిబిషన్‌లో



స్టాళ్లు నిర్వహిస్తుంటారు. ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న వారికి స్టాళ్ల కేటాయింపు పూర్తయినట్లు ఎగ్జిబిషన్ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్‌లో ఈసారి కొన్ని ప్రత్యేకతలు ఉండబోతున్నాయి. అవేంటంటే, జనవరి 6న మహిళలకు, జనవరి 31న పిల్లలకు స్పెషల్ డేలుగా కేటాయించారు. వాటర్‌కలర్ పెయింటింగ్స్, రంగోలి, ఫ్లవర్ అరేంజ్‌మెంట్స్, మెహందీ పోటీలు ఉండ నున్నాయి. సందర్శకులు ఎంట్రీ అయిన 45 నిమిషాల వర కూ ఉచిత వ్లై÷ సదుపాయం కల్పించ నున్నారు నిర్వాహకులు. 'ఎగ్జిబిషన్ యాప్' ద్వారా ముఖ్యమైన సమాచారం తెలుసుకోవచ్చు. నుమాయిష్ వెళ్లేవారి కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. మెట్రోలో వెళ్లాలనుకునేవారు గాంధీభవన్‌లో దిగి అక్కడి నుంచి 5 నిమిషాల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ చేరుకోవచ్చు. ఎంట్రీ టికెట్ ధర రూ.50లుగా నిర్ణయించారు. పిల్లలకు ఉచితం. శని, ఆదివారాల్లో సాయంత్రం 4 నుంచి రాత్రి 11 గంటల వరకూ తెరిచి ఉంటుంది. మిగిలిన రోజుల్లో రాత్రి 10.30 వరకూ ఉంటుంది. మహిళల కోసం ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసింది.

### రైతుబంధు ఇవ్వాలన్న
# కనీస సోయి లేదు

**రైతు కూలీలకు సాయం చేస్తానని మాట మార్చిండ్రు**

**రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు**

**ప్రతీ ఐదు గంటలకొక మహిళ కిడ్నాప్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**




**హైదరాబాద్, డిసెంబర్ 30:** రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలను కన్నబిడ్డలను చూసుకున్నట్లుగా చూసుకున్నారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని.. రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. రైతు కూలీలకు కూడా సాయం చేస్తామన్న ప్రభుత్వం.. ఇప్పటికీ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని.. రాష్ట్రంలో ప్రతీ మూడు గంటలకు మహిళలపై ఒక అత్యాచారం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఐదు గంటలకు ఒక మహిళా కిడ్నాప్ అవుతోందని.. మహిళా భద్రత కోసం కేసీఆర్ షీటీమ్స్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు పోలీసులు కాంగ్రెస్ నేతలు చుట్టూ తిరగడం తప్పా.. ఏం చేయడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పోలీసులు పీపుల్స్ ఫ్రెండ్లీగా ఉండేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ జరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడం దారుణమని.. సీఎం రేవంత్ రెడ్డి మహిళా భద్రతపై ప్రత్యేకంగా సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగమంటూ తిరుగుతుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనట్లు రెండు పెద్ద ఎన్ కౌంటర్లు జరిగాయని.. తుపాకీ మోతలు ఉండవద్దన్న లక్ష్యంతో పరిపాలన చేసిన వ్యక్తి కేసీఆర్ అని.. ఇవాళ రేవంత్ రెడ్డి శాంతి భద్రతలకు భగ్నం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు మాత్రం విడుదల చేసిందని.. రైతులను నరకయాతన పెట్టడానికి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం రీసర్వే చేసే ముందు భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూముల రీసర్వే పేరిట ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద రాయన్న నమ్మకం ప్రజలకు, రైతులకు లేదని.. కాంగ్రెస్ పై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. రాబోయే రోజులు బీఆర్ఎస్‌వేనని.. నిజామాబాద్ జిల్లా అనాథగా మారిందని.. జిల్లా నుంచి కనీసం ఒక మంత్రి కూడా లేరని.. ఎంపీ ఉన్నా లేనట్లే.. ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు పవర్ లేదన్నారు. ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారన్నారు. నిజామాబాద్‌కు ఆరు నెలల నుంచి పోలీసు కమిషనర్ లేకపోవడం దారుణమన్నారు. ఏడాదికాలంలో ఒక్క రూపాయి కూడా మున్సిపాలిటీలకు ఇవ్వలేదని.. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక కొత్త పని చేపట్టలేదన్నారు. ఎస్సారెస్పీ నుంచి నిజామాబాద్ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదన్నారు. మేడిగడ్డ విషయంలో కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న పిచ్చి ప్రయత్నంతో ఎస్సారెస్పీని ఎండబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రభుత్వాన్ని నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. షబ్బీర్ అలీకి నిజామాబాద్‌పై ఆలోచన లేదని, పట్టిలేదన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇష్టానుసారంగా ఇసుక దందా జరుగుతోందని.. ఇప్పుడు మైనింగ్ శాఖ ఆదాయం తగ్గిందన్నారు. కాంగ్రెస్ నాయకుల ఆదాయం పెరిగిందని.. ఇసుకు దోపిడీని అడ్డుకుంటామన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కలిపి 3 లక్షల 79 మంది బీఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కేవలం 2 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని.. నిజామాబాద్ జిల్లాలో ఇంకా లక్షా 2 వేల మందికి, కామారెడ్డి జిల్లాలో 75 వేల మందికి రుణమాఫీ కాలేదన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని.. తక్షణమే నిధులు విడుదల చేసి%‰% వర్సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని హితవు పలికారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కమిటీలతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్‌లో హైడ్రా పెట్టినట్టు నిజామాబాద్‌లో నిడ్రా పెడుతామని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం దారుణమన్నారు. బుల్డోజర్‌తో ప్రజల ఆస్తులు కూలగొడుతామని హెచ్చరిస్తున్నారని.. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ప్రజల ఇళ్లపైకి బుల్డోజర్లను తీసుకెళ్తే మేము ఊరుకోబోమని హెచ్చరించారు.

# న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

**హైదరాబాద్,డిసెంబర్ 30 :** ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించ నున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైళ్లు అర్ధరాత్రి వరకు సేవలందించనున్నాయి. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా రాత్రి 12.30 వరకు నడవనున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అర్ధరాత్రి 12.30కి చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరి 1.15 వరకు డెస్టినేషన్ స్టేషన్లో చేరుకోనున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు ఉండటంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా జరిగే అవకాశం ఉండటంతో సేఫ్ గా ఇంటికి చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ క్రమంలో.. ప్రయాణికులు మెట్రో రైల్‌లో సేవ్ జర్నీ చేయాలని మెట్రో ఎండీ సూచించారు. మెట్రో రైల్ సేవలను ప్రత్యేక అకేషన్ పండుగలు టైంలో అర్ధరాత్రి వరకు మెట్రో సేవలను పొడిగిస్తున్నట్టు తెలిపారు. మద్యం తాగి మెట్రోలో తోటి ప్రయాణికులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయాణికులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మెట్రో ఎండీ సూచించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
31 డిసెంబర్
2024





# రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం



కరీంనగర్ : తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం నిర్వహించి,,నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం కొత్తపల్లి మండలం మల్కాపూర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్, తెలంగాణా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు,తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ చైర్మన్, తెలంగాణా ఎంప్లాయిస్ జేఏసి వి.లచ్చి రెడ్డి మాట్లాడుతూ ప్రజల,రైతుల భూ సమస్యలు తీర్చుడానికి ధరణి స్థానంలో ప్రభుత్వం "భూ భారతి చట్టం-2024" తీసుకురావడం జరిగిందన్నారు.గతంలో నిర్వీర్యం అయిన గ్రామా రెవిన్యూ వ్యవస్థను పునః ప్రతిష్టాపన చేయడానికి చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు.రెవిన్యూ ఉద్యోగుల సంక్షేమం కొరకు, తెలంగాణా రెవెన్యు సర్వీసెస్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. పూర్వ గ్రామా రెవిన్యూ అధికారులను, గ్రామ రెవిన్యూ సహాయకులను తిరిగి రెవిన్యూ శాఖలోకి తీసుకురావడానికి తమ సంఘం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ధరణి ఆపరేటర్లు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా త్వరలో పరిష్కరించేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల టిజిఆర్ఎస్ఏ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని అభినందించారు..ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిజిటిఎ రాష్ట్ర అధ్యక్షుడు రాములు,ప్రధాన కార్యదర్శి పాక రమేష్,సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ గారు,మహిళా అధ్యక్షురాలు రాధ,

టిజిఆర్ఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భిక్షం, తహశీల్దార్లు బండి రాజేశ్వరి,చిల్ల శ్రీనివాస్,ఇతర తహశీల్దార్లు,ఉమ్మడి జిల్లా రెవిన్యూ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి


## యువతకు ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబర్ 30 :** బెట్టింగ్ యాప్‌లు ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయని టీజీఆర్టీసీ ఎండీ, ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ అన్నారు. కాసులకు కక్కుర్తిపడి వాటికి ప్రచారం చేయొద్దని సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఆయన సూచించారు. ఈమేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు.'రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావొచ్చని.. ఇన్‌ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో విడుదల చేసే వీడియోల వల్ల అమాయకులు ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి బానిసలవుతున్నారు. బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. స్వలాభం కోసం ప్రజాశ్రేయస్సును విస్మరించడం ఎంత వరకు సమంజసం? సమాజ క్షేమం పట్టని మీ పెడధోరణులు క్షమించరానివి. కష్టపడకుండానే కాసులు పోగేసుకోవాలన్న ఆలోచన అనర్థమని యువత గుర్తించాలి. స్వార్థ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల మాటలు నమ్మి ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి. ఇలాంటి సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండండి' అని సజ్జనార్ పేర్కొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలకు ముందే కలకలం

## పబ్‌లో డ్రగ్స్‌తో పట్టుబడ్డ 8మంది

**హైదరాబాద్, డిసెంబర్ 30 :** హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకలకు అంతా సిద్ధమవుతున్న వేళ.. మరోసారి డ్రగ్స్ మహమ్మారి వెలుగు చూసింది. న్యూ ఇయర్ టార్గెట్ గా విచ్చల విడిగా డ్రగ్స్ సరఫరా అవుతోంది. ఈ క్రమంలో న్యూ ఇయర్ వేడుకల కోసం క్రాక్ అరేనా అనే పబ్ డ్రగ్స్ పార్టీ అరెంజ్ చేసింది. గచ్చిబౌలి పరిధిలోని ఓ ఈవెంట్‌లో డీజే పార్టీలో డ్రగ్స్ లభించింది. పార్టీకి వచ్చిన 8 మందికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. గచ్చిబౌలిలోని క్రాక్ అరేనా పబ్‌లో బెమ్ బూమర్ షో సందర్భంగా నిన్న వీరంతా అటెండ్ అయ్యారు. తనిఖీల్లో ఎనిమిది మంది డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. నిందితులను గచ్చిబౌలి పోలీసులకు టీజీ న్యాబ్ పోలీసులు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బెమ్ బూమర్ ప్రముఖ జర్మన్ డీజే ప్లేయర్.. ఇతని షోలు ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయ్యాయి. న్యూ ఇయర్ సెలబ్రేషన్ లో భాగంగా.. ఈనెల 27న కోల్‌కతా, 28న ఢిల్లీలో షోలు జరిగాయి. ఆదివారం (29న) హైదరాబాద్‌లో ఈవెంట్ జరిగింది. ఈరోజు గోవాలో నిర్వహిస్తున్నారు. జనవరి 4న బాలిలో బెమ్ బూమర్ షోలు జరుగనున్నాయి.



# అమెరికా మాజీ అధ్యక్షుడు కన్నుమూత

## 39వ అధ్యక్షుడిగా సేవలందించిన జిమ్మీ

## ప్రధాని మోడీ సంతాపం





వాషింగ్టన్,డిసెంబర్30 : అమెరికా 39వ అధ్యక్షుడిగా సేవలందించిన జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. వితరణశీలి, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత జిమ్మీకి భారత్‌తోనూ మంచి అనుబంధం ఉంది. భారత్‌కు సన్నిహితుడిగా పేరొందిన జిమ్మీ కార్టర్‌కు మనదేశంతో విడదీయరాని బంధం ఉన్నట్లు చెబుతుంటారు. ఆయన మృతికి భారత ప్రధాని నరేంద్రమోడీ సంతాపం వ్యక్తం చేశారు. 'అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ గొప్ప రాజనీతిజ్ఞుడు. ఆయన ప్రపంచ శాంతి, సామరస్యం కోసం అవిశ్రాంతంగా పనిచేశారు. భారత్- అమెరికా ఇరు దేశాల మధ్య బంధాలను పెంపొందించేందుకు ఆయన కృషి చేశారు. ఆయన కృషి ఇరు దేశాలకు శాశ్వత వారసత్వాన్నిచ్చింది. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు అమెరికా ప్రజలకు నా ప్రగాఢ సానుభూతి' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, జిమ్మి కార్టర్ 1978లో భారత్ పర్యటించారు. అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి, ప్రధాని మొరార్జీ దేశారులను కార్టర్ కలిశారని, ఆ సందర్భంగా భారత పార్లమెంటునుద్దేశించి కూడా ఆయన ప్రసంగించారని మోడీ గుర్తు చేశారు. భారత్‌లో పర్యటించిన అమెరికా మూడో అధ్యక్షుడు జిమ్మీ కాగా. ఎమర్జెన్సీ ఎత్తివేసిన అనంతరం జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మనదేశంలో పర్యటించిన తొలి యూఎస్ అధ్యక్షుడు ఆయనే. జనవరి 1978 మొదటి వారంలో భారత్‌లో పర్యటించిన నేపథ్యంలో పార్లమెంటులోనూ ప్రసంగించారు. దేశ రాజధానికి సమీపంలోని పలు ప్రాంతాల్లోనూ కలియతిరిగారు. సతీమణితో కలిసి హరియాణాలోని దౌలత్‌పుర్ నసీరాబాద్ గ్రామంలో పర్యటించారు. అనంతరం ఆయనకు గుర్తుగా ఆ గ్రామం పేరును 'కార్టర్‌పురి'గా మార్చడం గమనార్హం. గతంలో భారత్‌లో పర్యటించిన ఆయన.. ముంబయి సమీపంలో ఓ స్వచ్ఛంద సంస్థ చేపట్టిన ఇళ్ల నిర్మాణంలో సేవలందించారు. ఆ సందర్భంలో స్వయంగా కార్పెంటర్‌గా అవతారమెత్తారు. అంతకు ముందు అధ్యక్షుడి హోదాలో భారత్‌లో పర్యటించగా.. ఇందుకు గుర్తుగా హరియాణాలో ఓ గ్రామానికి కార్టర్‌పురి అని పేరు పెట్టడం విశేషం. మహారాష్ట్రలోని లోనావాలా సమీపంలో ఓ స్వచ్ఛంద సంస్థ పేద కుటుంబాలకు 100 ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇందులో పాల్గొనేందుకు అక్టోబర్ 2006లో భారత్‌కు వచ్చిన కార్టర్.. సతీమణి రోసలిన్‌తో కలిసి ఓ వారం పాటు ఇక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా జిమ్మీ కార్టర్.. కార్పెంటర్‌గా సేవలందించారు. దాదాపు 2వేల మంది అంతర్జాతీయ, స్థానిక వాలంటీర్లతో కలిసి పనిచేశారు. హాలీవుడ్ నటుడు బ్రాడ్ పిట్, బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం వంటి ప్రముఖులు ఈ వాలంటీర్ల జాబితాలో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడిగా (1977 నుంచి 1981 వరకు) పనిచేసిన జిమ్మీ కార్టర్‌కు గృహ నిర్మాణంలో నైపుణ్యాలు తెలుసు. వైట్‌హౌస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఈ క్రమంలో 1984 నుంచి ఏడాదిలో ఒక వారం పాటు స్వచ్ఛంద సంస్థ కోసం స్వయంగా పనిచేసేందుకు నిర్ణయించుకున్నారు. ఆయన తల్లి లిలియన్ కూడా ముంబయి సమీపంలో ఉన్న ఓ కుష్ఠురోగుల కాలనీలో (1960ల్లో) సేవలందించినట్లు జిమ్మీ పలు సందర్భాల్లో గుర్తుచేశారు.

# రూపాయి విలువ పడిపోతున్నా పట్టింపేది

## ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు



న్యూఢిల్లీ, డిసెంబర్ 30: రూపాయి విలువ క్షీణతను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. యూపీఏ పాలనలో రూపాయి విలువ పడిపోయినప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ ప్రవర్తించిన తీరును గుర్తు చేసింది. ఇప్పుడు ఈ విషయంలో ఆయన వద్ద ఎటువంటి మాటలు లేవని విమర్శించింది. 'అమెరికా డాలరుతో పోలిస్తే మన దేశ కరెన్సీ రూపాయి విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి (85.27)కి చేరుకుంది. దీనిపై కేంద్రం స్పందించడం లేదు. 2014లో ఇదే అంశంపై నాడు గుజరాత్ సీఎంగా ఉన్న మోదీ యూపీఏ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. యూపీఏ ప్రభుత్వం దేశ రక్షణ, రూపాయి విలువ గురించి పట్టించుకోవడం లేదని నాడు ఆయన ఆరోపించారు' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ (ఏజీతిసజీప ఖీజీపఱబఠ) గుర్తు చేశారు. 'నాడు ఆయన చేసిన వ్యాఖ్యలను మరోసారి గుర్తు చేస్తున్నాం. సంక్షోభాలు వస్తాయి. ఆ సమయంలో ప్రభుత్వం నిస్సహాయంగా ఉంటే సంక్షోభం తీవ్రంగా మారుతుంది. ఇప్పుడు దేశ పాలకులు రక్షణ, రూపాయి విలువ పతనం గురించి ఆలోచించడం లేదు. కేవలం తమ కుర్చీని కాపాడుకునేందుకు మాత్రమే ఆలోచిస్తున్నారు' అని విమర్శించారు. 'రాజకీయ ప్రయోజనాల కోసం నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. కానీ, ప్రస్తుతం రూపాయి విలువ క్షీణత విషయంలో ప్రధాని మోదీ వద్ద ఎలాంటి మాటలు లేనట్లుగా అనిపిస్తోంది' అని అన్నారు. రూపాయి విలువను స్థిరీకరించేందుకు ఆర్‌బీఐ బిలియన్ల డాలర్ల విదేశీ మారక నిల్వలను వినియోగించిందన్నారు. ఇప్పటివరకు ఎన్ని రూ. వేల కోట్లు ఉపయోగించారని ప్రశ్నించారు.



# ఖగోళ పరిశోధనల్లో భారత్ అద్భుత విజయాలు


## 'స్పాడెక్స్'ను ప్రయోగించనున్న భారత్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:** ఖగోళ పరిశోధనల్లో అద్భుత విజయాలతో సత్తా చాటుతున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. ఎంతో కాలం నుంచి ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'స్పాడెక్స్' ప్రయోగాన్ని చేపట్టనున్నది. సోమవారం రాత్రి శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్‌వీ సీ-60 రాకెట్ రెండు ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లనుంది. అయితే స్పాడెక్స్ ప్రయోగ సమయంలో స్వల్ప మార్పులు చేశారు ఇస్రో శాస్త్రవేత్తలు. ముందుగా రాత్రి 9:58 గంటలకు పీఎస్ఎల్‌వీ (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్) సీ-60 రాకెట్ ద్వారా ఎస్‌డీఎక్స్-01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్-02 (టార్గెట్) ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అనూహ్యంగా ఈ సమయంలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. 9:58కి బదులుగా 10:15కు ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ రాకెట్ ద్వారా 400 కిలోల బరువుతో రూపొందించిన స్పాడెక్స్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జంట ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టబోతున్నది. భవిష్యత్తులో భారత్ చేపట్టే ఉపగ్రహ ప్రయోగాలు, చంద్రునిపై జరిపే పరిశోధనలతోపాటు రోదసిలో భారత అంతరిక్ష కేంద్రం అభివృద్ధికి ఎంతో కీలకమైన ఈ ప్రయోగం ఖగోళ పరిశోధనల్లో ఇస్రో సాధించిన గణనీయ పురోగతికి సూచికగా నిలువనున్నది. విజయంతో 2024 సంవత్సరానికి వీడ్కోలు పలకాలని భావిస్తున్న ఇస్రో ఈ చారిత్రక ఘట్టాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. మరోవైపు ఈ నెల 5న ఇస్రో విజయవంతంగా ప్రోబా-3 మిషన్‌ని విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విజయవంతమైన ప్రయోగం తర్వాత ఈ ఏడాది ఇస్రో చేపట్టబోయే చివరి ప్రయోగం ఇదే.

# విద్యార్థులపై లాఠీఛార్జి అమానుషం

## చలికాలంలో జల ఫిరంగులు ప్రయోగిస్తారా

## బీహార్ ఘటనపై మండిపడ్డ ప్రియాంక



**న్యూఢిల్లీ,డిసెంబర్ 30:** బీహార్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తీవ్రంగా ఖండించారు. డబుల్ ఇంజిన్ పాలనలో యువతపై డబుల్ దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ఈ చలిలో విద్యార్థులపై జలఫిరంగులు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తంచేశారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. వారిని అడ్డుకోవడానికి పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి.. బిహార్‌లో మూడు రోజుల వ్యవధిలో ప్రభుత్వం రెండుసార్లు విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసిందని మండిపడ్డారు. పరీక్షల్లో అవినీతి, రిగ్గింగ్‌లు, పేపర్ లీక్‌లను అరికట్టడం తమ బాధ్యత అనే విషయం మరిచిపోయిందన్నారు. తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతుంటే సహించలేక వారిని అణచివేయడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా బాధాకరమని అన్నారు. 'బీపీఎస్సీ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా దారుణం. చాలామందికి తీవ్ర గాయాలయ్యాయి. బయటకు వచ్చిన వీడియోలను చూస్తుంటే వారెంత బాధను అనుభవించారో అర్థమవుతోంది' అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇది నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణ అన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ సంఘటనను నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న యువతతో పోలీసులు క్రూరంగా ప్రవర్తించడం ప్రభుత్వ నియంతృత్వాన్ని మరోసారి ప్రజలకు తెలియజేసిందని అన్నారు. విద్యార్థిగా ఎన్నో ఉద్యమాలు చేసి.. సీఎం స్థాయికి ఎదిగిన నీతీశ్ కుమార్ ప్రభుత్వం నుంచి ఈ ప్రవర్తనను తానెప్పుడూ ఊహించలేదని అన్నారు. విద్యార్థులతో అధికారులు చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ల్లో అవకతవకల విషయంలో ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగారు.






# భారత్ ఘోర ఓటమి

- మెల్‌బోర్న్ టెస్టులో పోరాడలేక ఓడిన టీమ్ ఇండియా
- రెండో ఇన్నింగ్ లో 155 పరుగులకే ఆలౌట్
- 184 పరుగుల భారీ తేడాతో ఆసిస్ విజయం
- దారుణంగా విఫలమైన టీమిండియా బ్యాటర్లు
- డబ్ల్యూటీసీ ఫైనల్ నుంచి దాదాపుగా ఔట్!?
- సిడ్నీ టెస్ట్‌లో విజయంపైనే టీమిండియా ఆశలు

ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టుకు మరో ఘోర పరాజయం ఎదురైంది. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా సోమవారం ముగిసిన నాలుగో టెస్ట్‌లో 184 పరుగుల భారీ తేడాతో టీమిండియాను ఓడించింది. 340 పరుగుల భారీ లక్ష్యచేధనకు బరిలోకి దిగిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 155 పరుగులకు కుప్పకూలింది. యశస్వి జైస్వాల్(208 బంతుల్లో 8 ఫోర్లతో 84) ఒంటరి పోరాటం చేయగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ప్యాట్ కమిన్స్(3/28), స్కాట్ బోలాండ్(3/39) మూడేసి వికెట్లు తీయగా.. నాథన్ లయన్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్, ట్రావిస్ హెడ్ తలో వికెట్ తీసారు. మరో 12 ఓవర్ల పాటు భారత్ క్రీజులో కొనసాగి ఉండి ఉంటే ఈ మ్యాచ్‌లో ఓటమి నుంచి గట్టెక్కేది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్.. తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగుల భారీ స్కోర్ చేయగా.. భారత్ 369 పరుగులకు ఆలౌటైంది. ఈ ఓటమితో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 2-1తో ఆసీస్ ఆధిక్యంలో నిలిచింది. బ్యాటింగ్ వైఫల్యం టీమిండియా కొంపముంచింది. ఈ ఓటమితో టీమిండియా డబ్ల్యూటీసీ 2023-25 ఫైనల్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ప్రస్తుతం భారత్ మూడో స్థానంలో కొనసాగుతోంది. తాజా పరాజయంతో భారత్ విన్నింగ్ పర్సంటేజ్ 55.89 నుంచి 52.77కి పడిపోయింది. మరోవైపు ఆసీస్ తాజా విజయంతో విన్నింగ్ పర్సంటేజ్ 61.46 శాతానికి పెంచుకొని ఫైనల్ బెర్త్ అవకాశాలను మెరుగుపరుచుకుంది. మరోవైపు 66.67 విజయాల శాతంతో సౌతాఫ్రికా ఇప్పటికే ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోగా.. రెండో స్థానం కోసం భారత్, ఆస్ట్రేలియా మధ్య పోటీ నెలకొంది. డబ్ల్యూటీసీ 2023-25 సైకిల్‌లో భారత్‌కు ఒక్క మ్యాచ్ మాత్రమే మిగిలి ఉంది. కానీ ఆసీస్ మాత్రం మరో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. భారత్‌తో ఓ మ్యాచ్ శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌కు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కాలంటే జనవరి 3 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే సిడ్నీ టెస్ట్‌లో విజయం సాధించాలి. అంతేకాకుండా శ్రీలంకతో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో ఆసీస్ కనీసం ఒక్క మ్యాచ్‌లోనైనా ఓడాలి. అప్పుడే భారత్‌కు ఫైనల్‌కు చేరే అవకాశం ఉంది. అలా కాకుండా శ్రీలంక-ఆస్ట్రేలియా రెండు టెస్ట్‌ల సిరీస్ డ్రా ముగిసినా.. భారత్‌కు ఫైనల్ చేరే ఛాన్స్ ఉంటుంది. సిడ్నీ టెస్ట్‌లో ఓడితే మాత్రం డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి భారత్ తప్పుకుంటుంది. కాగా టీమిండియా పేలవ బ్యాటింగ్‌తో పాటు చెత్త కెప్టెన్సీ, రిషభ్ పంత్ నిర్లక్ష్యపు షాట్ టీమిండియా ఓటమిని శాసించింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీతో పాటు కేఎల్ రాహుల్ వైఫల్యం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ఆసీస్ 474 పరుగుల భారీ స్కోర్ చేసిన ఈ పిచ్‌పై భారత బ్యాటర్లు తీవ్రంగా తడబడ్డారు. ఆసీస్ టాప్-4 బ్యాటర్లు 50 ప్లస్ రన్స్ చేస్తే.. భారత టాప్-4 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ మినహా ఎవరూ రాణించలేదు. జైస్వాల్, కోహ్లీ ఆచితూచి ఆడి కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ అనసవరం పరుగు కోసం ప్రయత్నించి జైస్వాల్ రనౌటవ్వడం టీమిండియా కొంపముంచింది. వరుసగా వికెట్లు కోల్పోయింది. లోయరార్డర్‌లో నితీష్ కుమార్ రెడ్డి అద్భుత శతకంతో పాటు వాషింగ్టన్ సుందర్ హాఫ్ సెంచరీతో టీమిండియా ఫాలో ఆన్ గండం గట్టెక్కి మ్యాచ్ రేసులోకి వచ్చింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ యశస్వి జైస్వాల్ మినహా మరే బ్యాటర్ రాణించలేదు. టాప్-4 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్‌కు అండగా మరో బ్యాటర్ రాణించినా ఫలితం మరోలా ఉండేది. తొలి ఇన్నింగ్స్‌లో నిర్లక్ష్యపు షాట్ ఆడిన రిషభ్ పంత్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే తప్పిదం చేశాడు. యశస్వి జైస్వాల్‌తో కలిసి ఓపికగా బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్ మ్యాచ్‌ను డ్రా దిశగా నడిపించాడు. ఈ ఇద్దరి బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్ భారత్ గట్టెక్కినట్లేనని అంతా అనుకున్నారు. 104 బంతులు ఆడిన రిషభ్ పంత్103 బంతులు చాలా ఓపికగా బ్యాటింగ్ చేశాడు. ఊరించేలా బంతులేసి సహనం కోల్పోలేదు. కానీ పార్ట్ టైమర్ ట్రావిస్ హెడ్ బౌలింగ్‌లో అనవసరపు షాట్ ఆడి వికెట్ పారేసుకున్నాడు. ఈ తప్పిదం టీమిండియా ఓటమిని శాసించింది. మరో 15-20 ఓవర్ల వరకు రిషభ్ పంత్ ఓపికగా బ్యాటింగ్ చేసుంటే.. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి తప్పించుకునేది. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో భారత పేసర్ల అద్భుత ప్రదర్శనతో ఆ జట్టు 91 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి 150 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించింది. ఈ పరిస్థితుల్లో యశస్వి జైస్వాల్ చేతుల్లోకి వచ్చిన మూడు క్యాచ్‌లను నేలపాలు చేశాడు. ఈ అవకాశాలతో చెలరేగిన మార్నస్ లబుషేన్, ప్యాట్ కమిన్స్ భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఆసీస్ తక్కువ స్కోర్‌కే పరిమితమయ్యేది. అప్పుడు భారత్ ముందు తక్కువ లక్ష్యం ఉండి గెలవడానికి ఆస్కారం ఉండేది. ఈ మ్యాచ్‌లో రోహిత్ బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా విఫలమయ్యాడు. ఫీల్డ్ సెటప్, బౌలింగ్ మార్పుల్లో తడబడ్డాడు. ముఖ్యంగా ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఆఖరి వికెట్‌ను సాధించలేకపోయాడు. దాంతో నాథన్ లయన్-బోలాండ్ ఆఖరి వికెట్‌కు 61 పరుగులు జోడించారు.



## యశస్వి జైస్వాల్ ఔటా? కాదా?

### వివాదాస్పదంగా మారిన నిర్ణయం

మెల్‌బోర్న్ టెస్టులో మరో వివాదం రేగింది. రెండో ఇన్నింగ్స్‌లో నిలకడగా ఆడిన యశస్వి జైస్వాల్ (84) ఔటైన తీరు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీసింది. ఆసీస్ నిర్దేశించిన 340 పరుగుల లక్ష్య ఛేదనలో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు విఫలమైనప్పటికీ.. యశస్వి మాత్రం తొలినుంచీ నిలకడగా ఆడాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ (70.5వ ఓవర్) లెగ్‌సైడ్ బంతిని విసిరాడు. దానిని ఆడేందుకు యశస్వి ప్రయత్నించాడు. అది మిస్ కావడంతో నేరుగా వికెట్ కీపర్ చేతిలో పడింది. ఆసీస్ అప్పీలు చేసినా.. ఫీల్డ్ అంపైర్ మాత్రం ఔట్ ఇవ్వలేదు. దీంతో వెంటనే కమిన్స్ డీఆర్ఎస్ తీసుకున్నాడు. సమీక్షించిన థర్డ్ అంపైర్ ఔట్ ఇచ్చేశాడు. ఇదే ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారితీసింది. సాధారణంగా బ్యాట్‌ను బంతి తాకిందా? లేదా? అనేది స్నికో మీటర్‌లో వచ్చే స్పైక్‌ను బట్టి నిర్ణయిస్తారు. కానీ, యశస్వి ఔట్ విషయంలో మాత్రం ఎలాంటి స్పైక్ రాకపోవడం గమనార్హం. స్పైక్ రాకపోయినప్పటికీ బంతి గమనం మారడంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించాడు. ఈ నిర్ణయంపై యశస్వి జైస్వాల్ తీవ్ర అసహనం వ్యక్తంచేస్తూ మైదానాన్ని వీడాడు. ఈ క్రమంలోనే ఒకే ఏడాదిలో అత్యధిక టెస్టు పరుగులు చేసిన మూడో భారత బ్యాటర్‌గా యశస్వి జైస్వాల్ నిలిచాడు. ఈ ఏడాది అతడు 1,478 పరుగులు చేశాడు. సచిన్ (2010లో) 1,562 పరుగులు, సునీల్ గావస్కర్ (1979లో) 1,555 పరుగులు చేశారు. వీరేంద్ర సహ్వాగ్ రెండుసార్లు 1,400ం పరుగులు చేసిన బ్యాటర్ కావడం విశేషం.



## 'ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' రేసులో బుమ్రా..

బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్న టీమ్ఇండియా స్టార్ పేసర్ బుమ్రా.. మరో అరుదైన గౌరవం ముందు నిలిచాడు. 'ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు అతడు నామినేట్ అయ్యాడు. అతడితోపాటు ఈ అవార్డుకు ఇంగ్లండ్ నుంచి జోరూట్, హారీ బ్రూక్, శ్రీలంక ఆటగాడు కమిందు మెండీస్ పోటీ పడుతున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమ్ఇండియా పేస్ దళాన్ని ముందుండి నడిపిస్తున్న బుమ్రా ఇప్పటి వరకూ నాలుగు మ్యాచ్‌ల్లో 30 వికెట్లు తీసి ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్ల తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఇక ఈ ఏడాది మొత్తం 13 మ్యాచ్‌ల్లో 71 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాదిలో ఈ ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిందీ అతడే. ఇక బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో తొలి టెస్టుకు సారథ్య బాధ్యతలు చేపట్టిన బుమ్రా.. ఆ మ్యాచ్‌లో భారత్‌కు విజయాన్ని అందించి పెట్టిన విషయం తెలిసిందే. ఇక ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్.. ఈ ఏడాదిలో 17 టెస్టుల్లో 1,556 పరుగులతో ముందున్నాడు. ఇందులో ఆరు శతకాలు.. ఐదు అర్ధ శతకాలు ఉన్నాయి. ఒక ఏడాదిలో వెయ్యి పరుగులు పూర్తి చేసుకోవడం అతడి కెరీర్‌లో ఇది ఐదో సారి. మరోవైపు బ్రూక్ కూడా బ్యాట్‌తో అదరగొడుతున్నాడు. ఈ ఏడాది 12 టెస్టుల్లో 1100 పరుగులు బాదాడు. ఇక శ్రీలంక ఆటగాడు కమిందు మెండీస్ ఈ ఏడాది 9 టెస్టుల్లో 1,049 పరుగులు పూర్తి చేసుకున్నాడు. వేగంగా వెయ్యి టెస్టు పరుగులు పూర్తి చేసుకున్న వారి జాబితాలో మూడో స్థానంలో సర్ బ్రాడ్‌మన్ సరసన చేరాడు. ప్రతిష్ఠాత్మక ఐసీసీ అత్యుత్తమ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు 'సర్ గ్యార్‌ఫీల్డ్ సోబర్స్ ట్రోఫీ' కోసం నామినేట్ అయిన వారి పేర్లను ఐసీసీ ప్రకటించింది. ఈ అవార్డు కోసం బుమ్రా, జో రూట్, హ్యారీ బ్రూక్, ట్రావిస్ హెడ్ రేసులో నిలిచారు.

## ఓటమి తమను నిరాశపరిచింది

### టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ

నాలుగో టెస్టు మ్యాచ్‌లో మూడో రోజు భారత్ అద్భుతంగా పుంజుకుంది. నాలుగో రోజు కూడా భారత్ మంచి ప్రదర్శన చేసింది. కానీ చివరి సెషన్‌లో స్టార్ బ్యాట్స్‌మెన్‌లు చేతులు ఎత్తేయడంతో టీమిండియా ఘోర ఓటమిని చవిచూసింది. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో నాలుగో మ్యాచ్‌ను కైవసం చేసుకుని ఆస్ట్రేలియా 2-1 ఆధిక్యంలో నిలిచింది. దీంతో సిరీస్‌ను కాపాడుకోవడం ఇప్పుడు భారత్‌కు పెద్ద సవాల్‌గా మారింది. మరోవైపు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు సంబంధించిన లెక్కలు కూడా తారుమారయ్యాయి. ఫైనల్ కల దాదాపుగా చెదిరిపోయిందని చెప్పవచ్చు. ఐతే నాలుగో మ్యాచ్‌లో ఓటమి తర్వాత రోహిత్ శర్మ నిరాశగా కనిపించాడు. ఇప్పుడు ఈ సిరీస్‌లో ఐదో మ్యాచ్ జనవరి 3 నుంచి జరగనుంది.సిడ్నీ టెస్టు మ్యాచ్‌లో బరిలోకి దిగుతున్న జట్టుగా రాణించగల అవకాశం ఉందని.. ఈ మ్యాచ్‌ని బాగా ఆడేందుకు ప్రయత్నిస్తామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే టీమిండియా ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాలి. సిరీస్‌ను సమం చేసే అవకాశం కూడా ఉంది. ఈ సందర్భంగా రోహిత్ శర్మ జస్ప్రీత్ బుమ్రాను ప్రశంసించాడు. ఈ సందర్భంగా రోహిత్ శర్మ మాట్లాడుతూ.. 'బుమ్రా నిజంగా మంచి బౌలర్. మీరు అతన్ని చాలా సంవత్సరాలుగా చూస్తున్నారు. మీరు అతని ప్రదర్శనను కూడా నాలుగో టెస్టులో చూడవచ్చు. బుమ్రా జట్టును గెలిపించాలని ప్రయత్నిస్తున్నాడు. కానీ అతనిని వేరే బౌలర్ల నుంచి సరైన మద్దతు రావడం లేదని" పేర్కొన్నాడు. అలాగే తన ప్రదర్శనపై రోహిత్ శర్మ స్పందించాడు.



"కెప్టెన్‌గా, బ్యాట్స్‌మెన్‌గా కొన్ని ఫలితాలు అనుకూలంగా రాలేదు. ఇది నిరాశపరిచింది. మానసికంగా ఇబ్బంది పెడుతోంది. జట్టుగా కొన్ని విషయాలపై దృష్టి పెట్టాలి' అని రోహిత్ శర్మ పేర్కొన్నాడు. బాక్సింగ్ డే టెస్టులో భారత్ ఓటమి నిరాశపరిచిందని రోహిత్ ఆవేదన వ్యక్తం చేశాడు. నితీశ్ కూమార్ మంచి ఫ్యూచర్ ఉందని కొనియాడారు. 340 రన్స్ అంటే అంత ఈజీ కాదని, ఇంకా జట్టు ఇంప్రూవ్ కావాలని పేర్కొన్నాడు. సీడ్నీలో టెస్టులో మంచి ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తామని రోహిత్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

## టైటిల్ గెలుస్తానని అస్సలు ఊహించలేదు

### భారత చెస్ క్వీన్, తెలుగు తేజం కోనేరు హంపి



రెండోసారి మహిళల వరల్డ్ ర్యాపిడ్ చెస్ టైటిల్ గెలుస్తానని అస్సలు ఊహించలేదని భారత చెస్ క్వీన్, తెలుగు తేజం కోనేరు హంపి తెలిపింది. ఆటకు వీడ్కోలు పలుకుదామనుకున్న దశ నుంచి వరల్డ్ ఛాంపియన్‌గా నిలవడం సంతోషంగా ఉందని చెప్పింది. అయితే తన తండ్రి సహకారం వల్లనే రెండో సారి వరల్డ్ చెస్ ఛాంపియన్‌గా నిలిచానని పేర్కొంది. న్యూయార్క్ వేదికగా ఆదివారం ముగిసిన మహిళల ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 37 ఏళ్ల కోనేరు హంపి విజేతగా నిలిచి విశ్వ చదరంగ వేదికపై మరోసారి భారత పతకాన్ని రెపరెపలాడించిన విషయం తెలిసిందే. 110 మంది ప్లేయర్స్ మధ్య స్విస్ ఫార్మాట్‌లో 11 రౌండ్ల పాటు జరిగిన ఈ టోర్నీలో కోనేరు హంపి 8.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి టైటిల్ కైవసం చేసుకుంది. కోనేరు హంపికి ఇది రెండో వరల్డ్ ర్యాపిడ్ చెస్ టైటిల్. 2019లో ఆమె విజేతగా నిలిచింది. 2012లో క్యాంస పతకాన్ని సాధించిన హంపి..గతేడాది సిల్వర్ మెడల్ సాధించింది. తన విజయంపై ఓ ఛానెల్‌తో మాట్లాడిన కోనేరు హంపి.. తన తండ్రి సహకారంతోనే ఈ టైటిల్ సాధ్యమైందని చెప్పింది. 'వాస్తవానికి ఈ ఏడాది నాకు కలిసి రాలేదు. క్యాండిడేట్స్, నార్వే, టాటా చెస్ సహా ఆడిన అన్ని టోర్నీల్లోనూ నేను విఫలమయ్యాను. మాజీ ఛాంపియన్‌గా చివరి స్థానాల్లో నిలవడం తట్టుకోలేకపోయాను. దాంతో ఆటను వదిలేయ్యాలనే నిర్ణయానికి వచ్చాను. కానీ నాన్న ఆత్మవిశ్వాసాన్ని పెంచారు. చిన్నప్పటి నుంచి చెస్ పాఠాలు చెప్పిన ఆయనే మళ్లీ నాకు దారి చూపించాడు.



## జడేజా మరింత సాధన చేయాలి

### సంజయ్ మంజ్రేకర్, దీప్ దాస్‌గుప్తా

నాలుగో టెస్టులో రవీంద్ర జడేజా 13 పరుగుల వద్ద నాథన్ లియోన్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా ఔటయ్యాడు. ఈ ఔట్‌పై సంజయ్ మంజ్రేకర్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, జడేజా ఫాస్ట్ బౌలర్లను ఎలాగైతే ఆడగలుగుతున్నాడో, స్పిన్నర్లను ఎదుర్కోవడంలో అలాంటి ఆట తీరు చూపించడం లేదని తెలిపారు. లియోన్ ఆఫ్-స్పిన్ కోసం ఆశించే జడేజాను, టర్న్ లేకుండా వెళ్లే బంతితో ట్రాప్ చేయడం ఈ అంశానికి ఉదాహరణగా మారింది. మంజ్రేకర్ అభిప్రాయం ప్రకారం, జడేజా తన ఆటలో స్పిన్నర్లకు ధీటుగా మరింత ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ఇది అతనికి విదేశీ పిచ్‌లపై స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొనడంలో మెరుగుపడే అవకాశాన్ని ఇస్తుందని అభిప్రాయపడ్డారు. దీప్ దాస్‌గుప్తా కూడా ఈ అంశంపైనా స్పందిస్తూ, లియోన్ పరిస్థితులను అనుకూలంగా మార్చుకున్నారని, జడేజా మాత్రం తప్పుడు నిర్ణయంతో ఔటయ్యాడని వివరించారు. జడేజా తన టెస్టు కెరీర్‌లో ఇప్పటివరకు నాథన్ లియోన్ చేత ఏడుసార్లు ఔటయ్యారు. ఇది జడేజా స్పిన్ బౌలింగ్‌ను మరింత జాగ్రత్తగా ఎదుర్కోవాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News



# వైవిధ్యభరితమైన పాత్రలో వస్తున్న అనుష్క 'ఘాటీ'

కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క. అయితే.. 'అరుంధతి' తర్వాత ఆమె నుంచి రెగ్యులర్ గ్లామర్ పాత్రలు కాకుండా, అభినయానికి ఆస్కారమున్న పాత్రల్నే ఆడియన్స్ ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆమె చేసిన వేదం, బాహుబలి ఫ్రాంచైజీ, రుద్రమదేవి, సైజ్ జీరో, భాగమతి, నిశ్శబ్దం, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాలు ఆమెను నటిగా గౌరవప్రదమైన స్థానంలో కూర్చోబెట్టాయి. ఆ వరుసలో ఆమె చేస్తున్న మరో వైవిధ్యమైన సినిమానే 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఉత్తరాంధ్ర గంజాయి తోటల నేపథ్యంలో సాగే విభిన్న కథాచిత్రమని తెలుస్తున్నది. ఇందులో అనుష్క పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్‌లో.. అనుష్క బస్‌లో ఓ వ్యక్తిని మర్డర్ చేసే సన్నివేశం సినిమాపై అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయింది. క్లైమాక్స్ షూట్ మాత్రమే మిగిలివుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా నడుస్తున్నది. జనవరి చివరివారం నుంచి క్లైమాక్స్ షూట్ ఉంటుందని తెలుస్తున్నది. ఏప్రిల్ 18న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్న విషయం తెలిసిందే.



# బాహుబలి చూసి ప్రభాస్‌కు అభిమానిని అయ్యా..

**మాళవికా మోహనన్**

ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తోన్న చిత్రం 'ది రాజాసాబ్' ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా నటిస్తున్నారు నటి మాళవికా మోహనన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ప్రభాస్‌తో యాక్ట్ చేయడం గురించి మాట్లాడారు. అంతేకాకుండా ఆయనపై తనకున్న ఇష్టాన్ని తెలియజేశారు. 'బాహుబలి 1, 2' చిత్రాలు చూసిన తర్వాత నేను ప్రభాస్‌కు అభిమానిని అయ్యా. ఆయనతో ఒక్కసారైనా వర్క్ చేయాలని కలలు కన్నా. అలాంటి సమయంలో నాకు 'సలార్' నుంచి అవకాశం వచ్చింది. ప్రశాంత్ నీల్ ఒక రోల్ కోసం అడిగారు. ఆ క్షణం ఎంతో సంతోషించా. నా కల నెరవేరుతుం దనుకున్నా. అనుకోని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ చేయలేకపోయా. కొన్ని నెలల తర్వాత మారుతి నుంచి 'రాజాసాబ్' కోసం ఆఫర్ వచ్చింది. నేను ఆశ్చర్యపోయా. ప్రభాస్ మూవీతో నేను తెలుగు లోకి ఎంట్రీ ఇవ్వాలని రాసి పెట్టి ఉన్నట్టు ఉంది అనుకున్నా" అని మాళవికా మోహనన్ తెలిపారు.



# యానిమల్ బ్యూటీ చేసేవన్నీ ఆ పాత్రలే..!

తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్' సినిమాతో తృప్తి డిమ్రి ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. ఆ సినిమాలో రణబీర్ కపూర్‌తో చేసిన రొమాంటిక్ సీన్స్‌తో పాటు, నటనతోనూ మెప్పించింది. యానిమల్ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సొంతం చేసుకున్న నేపథ్యంలో హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్న కంటే తృప్తి డిమ్రికి ఎక్కువ ఫేం దక్కింది. బాలీవుడ్‌లో ఈ అమ్మడు ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. 2023లో యానిమల్ సినిమా వచ్చింది. ఆ ఏడాది చివర్లో వచ్చిన యానిమల్ తర్వాత వరుసగా సినిమా ఆఫర్లు త్రిప్తి తలుపు తట్టాయి అంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వచ్చాయి. యానిమల్ వంటి బిగ్గెస్ట్ మూవీ తర్వాత చిన్నా చితకా సినిమాలు చేయకూడదు అనే ఉద్దేశ్యంతో వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్‌ని ఓకే అని చెప్పకుండా ఆచితూచి ఎంపిక చేసుకుంటూ నటించింది. ఈ ఏడాది తృప్తి నుంచి మూడు సినిమాలు వచ్చాయి. బ్యాడ్ న్యూస్ కి మంచి స్పందన వచ్చింది. భూల్ భులయ్యా 3 బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ ఏడాదిలో మూడు సినిమాలతోనూ మంచి పేరును సొంతం చేసుకోవడంతో పాటు డీసెంట్ హిట్‌లను సొంతం చేసుకున్న తృప్తి వచ్చే ఏడాది మరిన్ని సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇక్కడ తృప్తి ని అభిమానించే వారు కొందరు ఆమె విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2024లో ఆమె నటించిన మూడు సినిమాల్లోనూ అందాల ఆరబోతకి పరిమితం అయ్యింది. కొన్ని సీన్స్‌లో యాక్టింగ్‌తో మెప్పించినా మొత్తంగా ఆమెను గురించి మాట్లాడితే స్కిన్ షో గురించి మాట్లాడుతూ ఉన్నారు. అందుకే ముందు ముందు ఆమె చేస్తున్న సినిమాలు, చేయబోతున్న సినిమాల విషయంలో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. స్కిన్ షో వరకే చేస్తే తక్కువ కాలంకే ఆమె ఫేడ్ ఔట్ అయ్యే ప్రమాదం ఉంది. కనుక నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకోవడం మాత్రమే కాకుండా సినిమా కథలో ప్రాముఖ్యత ఉన్న పాత్ర అయితేనే ఎంపిక చేసుకోవాలని అభిమానులు విజ్ఞప్తి చేస్తున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986